# BOTANY - EARTH LEADERS (2021 - 2022)

## ఎర్త్ లీడర్లుగా సిటీ కళాశాల విద్యార్థులు




ఎర్త్ లీడర్లుగా ఎంపికైన సిటీ కళాశాల విద్యార్థులు

**దిశ, చార్మినార్ :** ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పుల వల్ల అనేక దేశాలలో ఏర్పడే నష్టాలను చర్చించి, వాతావరణ ప్రతికూల మార్పుల పరిష్కారం కోసం ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో గ్లాస్గో (స్కాట్‌లాండ్) లో శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 120 మంది దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఆ సమావేశానికి సమాంతరంగా అన్నాస్‌పల్లి సీజీఆర్ హైదరాబాద్ ఎర్త్ సెంటర్‌లో పరిశ్రమల ప్రభావాలు, ప్రతికూలతలు, సవాళ్లు, వాతావరణ మార్పు లపై చట్టపరమైన విధానం, మీడియా ప్రసారం వంటి అంశాలపై 12 రోజుల పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని కళాశాలలు ఒక్కొక్కరోజు పాల్గొనగా, 16మంది ప్రభుత్వ సిటీ కళాశాల సైన్స్ విద్యార్థులు బోటనీ అధ్యాపకులు డా.డి నాగరాజు పర్యవేక్షణలో ఎర్త్ లీడర్లు గా 14 రోజుల పాటు పాల్గొని విషయ అవగాహనతో పాటు వాలంటీర్లుగా సేవలందించారు. ముగింపు సమావేశం సందర్భంగా విద్యార్థులు, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 16మంది సిటీ కళాశాల విద్యార్థులు ఎర్త్ లీడర్లు ధృవ పత్రాలు అందుకున్నారు.

దిశ Sun, 14 November 2021
https://epaper.dishadaily.com/c/64323536

## 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

**చార్మినార్ అక్టోబర్ 1(ఆంధ్రజ్యోతి):** రాబోయే తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల బాస్కర్ అన్నారు. శుక్రవారం సిటీ కళాశాలలోని గ్రేటర్ హాల్‌లో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కౌన్సిల్ పర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వరంలో ఐపీసీసీ రిపోర్ట్ 2021 కోడ్ రెడ్ పర్ హుమనిటీ క్లైమేట్ ఎమర్జెన్సీ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాల బాస్కర్ మాట్లాడారు. ఆధునిక సమాజం పేరుతో దేశంలో అనేక చోట్ల హరిత వనాలను నాశనం చేస్తున్నారని, దాని ఫలితంగా వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని విచారం వ్యక్తం చేశారు. వాతావరణంలో మార్పులవల్ల సకాలంలో కురవాల్సిన వర్షాలు కొన్నిచోట్ల భారీగా, మరి కొన్నిచోట్ల స్వల్పంగా వర్షపాతలు నమోదు అవుతున్నాయన్నారు. దీనివల్ల రైతులతో పాటు పాడి పరిశ్రమలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించేందుకు పర్యావరణ హాని కలిగించే ఉద్గారాలను తగ్గించేందుకు అందరూ కృషి చేయాలని రిటైర్డ్ ప్రొఫెసర్ మనోహరచారి అన్నారు. కార్యక్రమంలో సీడీఎస్‌ఏసీ డైరెక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ఎస్.సాయిబాస్కర్‌రెడ్డి, కె.లీలాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి RANGAREDDY

## వాతావరణ మార్పుల నిరోధానికి దేశాధిపతులపై ఒత్తిడి తేవాలి




మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

**కడ్తాల్:** వాతావరణ మార్పుల నిరోధానికి దేశాధిపతులపై ప్రజలు ఒత్తిడి తేవాలని ప్రముఖ పర్యావరణవేత్త కె.పురుషోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అన్మాస్‌పల్లి గ్రామసమీపంలోని దిఎర్త్ సెంటర్‌లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ మార్పులపై 12రోజుల పాటు నిర్వహించిన ప్రజా సమీక్ష సమావేశాలు శనివారం ముగిశాయి. సీజీఆర్ చైర్మన్ లీలాలక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి పురుషోత్తం రెడ్డి, పబ్లిక్ పాలసీ ఎక్స్‌పర్ట్ డాక్టర్ దొంతు నర్సింహారెడ్డి, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వాతావరణ మార్పులు అరికట్టడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. డాక్టర్ నర్సింహారెడ్డి, ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్మ మాధవరెడ్డి, అర్చన, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మారెడ్డి, నిషాంత్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఉపేందర్, వికాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్

## వాతావరణ అత్యవసర పరిస్థితుల పై అవగాహన

**దూద్‌బౌలి:** ప్రభుత్వ సిటీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం ఐపీసీసీ రిపోర్ట్ 2021 ఏ కోడ్ రెడ్ ఫర్ హ్యూమానిటీ ఆన్ క్లైమైట్ ఎమర్జెన్సీ అంశంపై జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ పి.బాల భాస్కర్ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సి.మనోహరచారి వాతావరణ అత్యవసర పరిస్థితులపై అవగాహన కల్పించారు. హైదరాబాద్ ఎన్‌పీసీ సీడీ డైరెక్టర్ ఎం.రాజిరెడ్డి, సీజీఆర్ ఎర్త్ సెంటర్ డైరెక్టర్ ఎన్.సాయి భాస్కర్‌రెడ్డి, సీజీఆర్ అధ్యక్షులు కె.లీలా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఎర్త్ లీడర్లుగా సిటీ కళాశాల విద్యార్థులు

**చార్మినార్:** వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న ప్రతికూలతలు, వాటి నివారణకు పరిష్కార మార్గాల అన్వేషణ కోసం ఇటీవల గ్లాస్గో (స్కాట్‌లాండ్)లో ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. 120 మంది దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో సీజీఆర్ హైదరాబాద్ ఎర్త్ సెంటర్, అన్మాస్‌పల్లి కూడా వర్చ్యువల్‌గా పాలుపంచుకుంది. ఈ సందర్భంగా ఈ సెంటర్ నుంచి వలంటీర్లుగా సేవలందించిన సిటీ కళాశాల విద్యార్థులను ఎర్త్ లీడర్లుగా గుర్తించి ధృవ పత్రాలను అందించారు. 16 మంది విద్యార్థుల బృందానికి కళాశాల బాటనీ అధ్యాపకుడు డి.నాగరాజు నేతృత్వం వహించారు.

సాక్షి హైదరాబాద్ Sun, 14 November 2021
https://epaper.sakshi.com/c/64324102